# గార్డ్ ది గాస్పెల్

| | జ్ఞాపకం చేయువలసిన వాక్యాలు |
|---|---|
| దేవుడు ఎవరు? | యోహాను 4:24, యిర్మియా 10:5 |
| క్రీస్తు ఎవరు - 1 | కొల 2:9, అపో 4:12 |
| క్రీస్తు ఎవరు - 2 | యోహాను 3:16, యోహాను 14:6 |
| శిష్యుడు | మత్తయి 28:18-20, లూకా 14:33 |
| దేవుని వాక్యము | 2 తిమోతి 3:16 -17, హెబ్రీ 4:12-13 |
| సంఘము (చర్చి) | హెబ్రీ 3:12-13, హెబ్రీ 10:24-25 |
| పాపము - 1 | గలతీ 5:19-2, యాకోబు 5:16 |
| పాపము - 2 | సామెతలు 28:13, అపో. 3:19 |
| మారుమనస్సు | లూకా 13:5. మత్తయి 5:29-30 |
| సిలువ | లూకా 23:34, మొ. పేతురు 2:24 |
| బాప్తిస్మము | అపో. 2:38, యోహాను 3:5 |
| పరిశుద్ధాత్మ | |



## దేవుడు ఎవరు?

**(1) అపొస్తలుల 17:24-30**

ఎ) దేవుడు, మనుష్యులు నిర్మించిన ఆలయములలో నివసించడు.

2. కొరింథి 6:16

విగ్రహాలకు మరియు దేవుని ఆలయములకు ఎటువంటి సంబంధం ఉన్నది? మనము సజీవమైన దేవుని ఆలయముల వంటి వారము

బి) దేవుడు మననుంచి ఎటువంటి బలియు, ఫలహారములు ఆశించడు. దేవునికి మన ప్రేమ, విధేయత కావాలి.

సి) దేవుడు మనం ఆయన్ని వెదకి పట్టుకోవాలని ఆశించుచున్నాడు? ఆయన మనల్ని వెదుకుతూనే ఉన్నాడు.

డి) దేవుడు మనకి దూరంగా కాక దగ్గరనే ఉన్నాడు.

ఇ) దేవుడు మనిషి వర్ణన ప్రకారం, మేధస్సు తో చేసిన విగ్రహంకాదు.

ఎఫ్) దేవుడు మనం పూర్తిగా విగ్రహారాధననుంచి మారుమనస్సు పొందాలని కోరుచున్నాడు.

**(2) కీర్తనలు 103:1-22 (దావీదు యొక్క కీర్తనలు)**

:1-5 వచన ప్రకారం

మనకున్న దేవుడు. ఎప్పుడూ మనల్ని క్షమిస్తూ, స్వస్థపరుస్తూ, కాపాడుతూ, ప్రేమకలిగి మరియు కనికరము కలిగి, మన కోరికలను తీర్చును

8-12 వ. ప్రకారం

దేవుడు ఎంత ప్రేమగలవాడో, కనికరం కలవాడో మన పాపాలను వర్జిస్తాడో, వాటిని మననుంచి ఎలా తీసివేస్తాడో చెబుతున్నాయి.

: మనం దుమ్ము లాంటివారమని, మన జీవితాలు గడ్డిపూసలాంటివని దేవునికి తెలుసు. అయినా ఆయన మనల్ని ప్రేమిస్తూ, మనల్ని జాగ్రత్తగా చూస్తున్నాడు. కాబట్టి ఆయనకు విధేయత చూపడం ద్వారా మనం ఆయనని ప్రేమించాలి.

**(3) కీర్తనలు 135:15-18**

ఎ) విగ్రహాలు మనుష్యులతో చేయబడ్డాయి.

బి) విగ్రహాలకు రకరకాల భాగాలు ఉంటాయి. (అరు చేతులు, పెద్ద నాలుక, నాలుగు తలలు) గాని అవి ఉపయోగపడవు.

సి) విగ్రహాలకు, వాటిలో శ్వాసక్రియ (జీవం) లేదు.

**4) యిర్మియా 10:5**

ఎ) విగ్రహాలు పొలాల్లో ఉన్న దిష్టిబొమ్మలు లాంటివి. అవి ఏమిచేయలేవుగాని కాకులు భయపడతాయి. విగ్రహాలు మనల్ని ఏమీ చేయలేవు. అయినా కూడా మనం వాటికి భయపడుతూ ఉంటాము. వాటికి పురాణాలు, కథలు ఉన్నాయి కాబట్టి మనం వాటిని వదిలిపెట్టము.

బి) విగ్రహాలను మనం మొయ్యాలి ఎందుకంటే అవి నడవలేవు వాటికి సహాయం కావాలి.

సి) విగ్రహాలకు భయపడవద్దు. అవి మనకు ఎటువంటి కీడు తలపెట్టవు. విగ్రహాలపై వున్న నమ్మకాన్ని, కథలను, పురాణాలను మరిచి పోండి.

**5) మొదటి కొరింథు 10:14**

: విగ్రహారాధన నుండి విముక్తి పొందండి. (దూరంగా ఉండండి) మీరు దానికి సిద్ధంగా ఉన్నారా?

**6) ప్రకటన 21:8**

**21:8 (విగ్రహారాధికులు పాతాళములో నశింతురు)**

: విగ్రహారాధన చేసేవారు మండుతున్న అగ్నిలో అనగా నరకంలో వారి జీవితాన్ని ముగిస్తారు.

**7) యోహాను 4:24**

చివరగా!

దేవుడు ఆత్మతో నిండి ఉన్నాడు.

బి) దేవుడు, అనగా సజీవమైన దేవుడు, జీవంలేని విగ్రహం కాదు.

సి) దేవుడిని సంతోషపెట్టాలంటే మీరు గుడికి వెళ్ళడం, పూజచెయ్యడం అరటిపళ్లడం, బొట్టుపెట్టడం, ప్రసాదం ఇవ్వడం, బలి ఇవ్వడం చేయుగూడదు.

**ఉపయోగకరమైన వాక్యాలు**

**ద్వితి 5:8**

: దేవుడు మనము ఎటువంటి ఆకారం లో విగ్రహాలు చేయుగూడదని ఆజ్ఞ ఇస్తున్నాడు.

**లేవి 26:1**

: ఎటువంటి ఆకారం ముందు, విగ్రహం ముందు సాష్టాంగపడకూడదు.

# క్రీస్తు ఎవరు ? మొదటి భాగము

**1. కొలొ 2:9**

: క్రీస్తు శరీర ధారియైన దేవుడు, దేవునిలో కనపడు లక్షణములు క్రీస్తులో కనిపిస్తాయి. కాబట్టి క్రీస్తే దేవుడని అర్థం.

: పైవాక్యంలో దేవుని కున్న గుణాలన్నీ దేవుని రూపి అయిన క్రీస్తులో ఉన్నవని మనం చూస్తాము.

**2. మార్కు 4:35 41**

: పై వాక్యములలో, యేసు క్రీస్తుకు గాలిని అదుపుచేయగల శక్తి, అలలు ఆపగల శక్తి ఉందని చూసాము.

: నిజానికి ప్రకృతిని శాసించగల, అదుపుచేయగల శక్తి ఎవరికి ఉంటుంది. కేవలం దేవునికే ఉంటుంది.

: కాబట్టి క్రీస్తు దేవుడు శక్తిగల దేవుడు.

**3. మార్కు 1: 40 42**

: క్రీస్తు ఎటువంటి రోగాన్నైనా అయినా స్వస్థపరచగలడు. ఏమనిషైనా స్వస్థపరచగల శక్తి ఆయనకు ఉంది.

: క్రీస్తు కనికరముగల దేవుడు. ఎవరూ లేనివారికి తన ప్రేమను చూపించాడు. పేదవారి పట్ల కనికరము చూపాడు. ఆ ప్రేమ తోనే ఆకుష్ఠరోగిని నయం చేసాడు.

**4: లూకా 7: 36 39, 48 50**

: ఆ స్త్రీ చాలా పాపంలో నిండి ఉంది. ఎందుకంటే ఆమె మనుష్యులకు కనపడేలా పాపం చేసింది. ఆమె మనలాకాదు. ఎందుకంటే మనపాపం మనకు మరియుదేవునికి మాత్రమే తెలుసు.

: క్రీస్తు తన ప్రేమను, కనికరమును ఆ స్త్రీపై చూపాడు. క్రీస్తు పాపులను ప్రేమించాడు.

: అలాగే యేసు, దేవునిలా పాపాలను క్షమించగలడు. ఎలాగైతే ఆస్త్రీ పాపములను క్షమించాడో. మన పాపాలను కూడా క్షమించగలడు.

**5. మొదటి యోహాను 3:5**

: యేసుక్రీస్తు తన జీవితంలో పాపంచేసాడా? లేదు.

: ఎవరిలో మనం పాపం చూడము? దేవునిలో మాత్రమే, ఆయనే దేవుడు. నేను నమ్ముతాను ఆయన దేవుడని.

: ఎవరైతే పాపంలేకుండా ఉంటారో, వారే పాపంలో ఉన్నవారిని రక్షించగలరు.

: ఎవరైనా దేవునిలా ఉండాలంటే ఆయన పాపంలేకుండా ఉండాలి. ఒక్క పాపం చేసినా దేవుడు కాలేడు.

: కాని కృష్ణ, శివ, రామ గురించి ఏంటి? వారు పాపం లేకుండా ఉన్నారా? వారు పరిశుద్ధంగా ఉన్నారా? వారు పాపం కల్గి ఉంటే దేవునిగా ఉండగలరా? లేదు.

: దేవుడు బైబిలులో ఒక్కడే ఉన్నాడు. దేవుడు ఒక్కడే కాబట్టి ఇతరులను దేవునిగా ఎంచకూడదు. (33 కోట్ల దేవుళ్ళు) మనం అటువంటి విగ్రహములను, దేవతలను పూజించకూడదు.

**6. అపొ 4:12**

: కేవలం యేసు క్రీస్తు నామములో మాత్రమే మనం రక్షించబడగలము. వేరే దారిలేదు.

: మీరు క్రీస్తులో నమ్మకం కల్గి ఉన్నారా? మీరు ఆయనను నమ్మితే ఆయన బోధలను తప్పకుండా పాటించాలి. క్రీస్తుని నమ్మితేనే మీరు రక్షించబడతారు. అంటే పరలోకానికి వెళతారు.

**7. యోహాను 14:6**

: ఇక్కడ క్రీస్తు నేనే మార్గమని చెబుతున్నాడు. (ఏకైక దారి). అంటే వేరే దారి పరలోకానికి లేదని అర్థం. కాని మీరు ప్రయత్నించవచ్చు. వేరేదారి లేదు.

: నేనే సత్యం. సంపూర్తిగా సత్యం. అన్ని మతాలలో సత్యం ఉంటుంది. కాని సంపూర్తియైన సత్యం క్రీస్తులోనే కనబడుతుంది.

: క్రీస్తే జీవం: మీరు క్రీస్తు జీవించిన జీవితాన్ని జీవించాలి.

**చివరగా:** ఈరోజు క్రీస్తుగురించి ఏమి తెలుసుకున్నారు? క్రీస్తు ఎవరు? వేరే దేవుళ్ళ గురించి ఏంటి? ఎంతమంది దేవుళ్ళు వున్నారు. మీరు క్రీస్తుని వెంబడించాలను కుంటున్నారా? ఒకవేళ అనుకుంటే కేవలం ఆయననే వెంబడించాలి. మీరు ఒకేసారి ఆయనని మరియు ఇతర దేవుళ్ళను పూజించరాదు.

క్రీస్తుని వెంబడించువారిని ఏమంటారు? ''క్రైస్తవుడు''

మీరు క్రీస్తుని వెంబడిస్తే మనుష్యులు మిమ్మల్ని ఏమని పిలుస్తారు ? ''క్రైస్తవుడు'' మీరు ఆవిషయములో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీరు క్రీస్తుని వెంబడిస్తున్నానని మీ కుటుంబములో ధైర్యముగా చెప్పాలి.

# క్రీస్తుఎవరు ? రెండవ భాగము

**యోహాను 3:1-5**

: దేవుని రాజ్యంలో ప్రవేశించాలంటే తిరిగి నూతనంగా జన్మించాలని క్రీస్తు చెబుతున్నారు. అంటే మీ జీవితాన్ని క్రొత్తగా మొదలు పెట్టాలి. మీరు తిరిగి జన్మించాలనుకుంటున్నారా? మీరు క్రొత్త జీవితం జీవించడానికి క్రీస్తు తప్పకుండా అవకాశం ఇస్తాడు.

**2) యోహాను 3:16 -18**

: పైవాక్యం ప్రకారం దేవుడు క్రైస్తవులే కాకుండా ప్రపంచాన్ని మొత్తాన్ని ప్రేమించాడు. క్రీస్తు ప్రతి ఒక్కరి కొరకు వచ్చాడు.

: ఇక్కడ దేవుడు ఎవరూ నాశనం కావాలని కోరుకోవడం లేదు. ప్రతి కులం, ప్రతి మతం వారు మారాలని, రక్షింప బడాలని ఆయన కోరుకుంటున్నాడు.

**3) యోహాను 5:5-6**

: మీరు చాలాకాలంగా పాపంలో ఉన్నారు. కాబట్టి దానినుంచి బయటకు రావాలనుకుంటున్నారా? మీజీవితంలో ఇదే మంచి అవకాశం కావచ్చు. దుర్వినియోగం చేసుకోకండి.

**4) యోహాను 6:35**

: క్రీస్తు తన వద్దకు వచ్చిన వారిని తృప్తి పరుస్తాడు, మరియు మంచి జీవితాన్ని అనుగ్రహించును.

**5) యోహాను 8:12**

: క్రీస్తు వెలుగై ఉన్నాడు. మీరు క్రీస్తుని వెంబడించాలంటే చీకటి లోనుంచి సంపూర్తిగా బయటకు రావాలి.

: మీరు ఈరోజు అంధకారంలో ఉన్నారా? (లేదా) వెలుగులో ఉన్నారా? మీరు ఒకవేళ చీకటిలో ఉంటే క్రీస్తు మిమ్ములను వెలుగులోకి నడిపిస్తాడు.

**6) యోహాను 8:46**

: యేసుక్రీస్తు పాపం లేకుండా ఉన్నాడు! అందుచేతనే ఆయన మీరు ఎవరైనా నాయందు పాపమున్నదని నిరూపించమని బహిర్గతంగా ప్రశ్నిస్తాడు?

**7) యోహాను 11:25**

: క్రీస్తు పునరుత్థానము యొక్క నిరీక్షణను కలగజేస్తాడు. ఎందుకంటే ఆయన మరణించి తిరిగి జన్మించాడు కాబట్టి. (2 తిమోతి 2:8)

**8) యోహాను 12:48**

: ఇక్కడ క్రీస్తు చివరిరోజున తీర్పు తీర్చుతాననే మాట చెబుతున్నాడు. కాబట్టి ఆయన వాక్యాలు చదివి నేర్చుకోవడమే కాకుండా వాటిని శిరసావహించాలి (విధేయత చూపాలి).

**9) యోహాను 20:29**

: మనలో ఎవరూ క్రీస్తుని చూడలేదు. కాని ఆయనలో నమ్మిక కల్గి ఉంటే దీవించబడతాము. క్రీస్తులో నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఉంచండి.

**10) యోహాను 14:6**

: క్రీస్తు ''నేనే మార్గము'' అని చెబుతున్నాడు. ఏకైకదారి. అంటే పరలోకం చేరడానికి వేరే మార్గం లేదు. ''ఆయనే సత్యం''. అన్ని మతాలలో సత్యం ఉంటుంది. కాని క్రీస్తులో సంపూర్ణ సత్యం ఉంది. ''ఆయనే జీవం'' క్రీస్తు జీవించిన జీవితాన్ని మనం జీవించాలి.

**చివరిగా:**

: యేసుక్రీస్తులాగా మరెవరూ లేరు. ''క్రీస్తే ఏకైక మార్గం''.

: మీరు నమ్ముతున్నారా క్రీస్తే పరలోకానికి ఏకైక మార్గమని?

: మీరు క్రీస్తుని వెంబడించాలనుకుంటే మీ ఇంటిలో అందరికీ మీరు చెప్పాలి.

## శిష్యుడు

ఈరోజు ఒక నిజమైన క్రైస్తవుడెవరో, అతనెలా ఉండాలో నేర్చుకుందాం.

**1) మత్తయి 28:19**

: క్రీస్తు ఇక్కడ అందరూ ఏమి కావాలని కోరుకుంటున్నాడు? ''శిష్యులు''

: సర్వలోక జనులు శిష్యులు కావాలని ఏసు ఆజ్ఞ ఇస్తున్నాడు.

: ఎవరు నిజమైన శిష్యుడు? (ఎవరైతే పూర్తిగా గురువు మాట వింటారో).

: ఎవరైతే నేను శిష్యుడినని పిలవబడుతూ తన గురువు మాట పూర్తిగా పాటించనట్లైతే అతడు శిష్యుడనిపించుకుంటాడా? లేదు.

: నిజమైన శిష్యుడు క్రీస్తును సంపూర్ణహృదయంతో వెంబడిస్తాడు.

**2) అపొస్తలులు 11:26**

: అప్పటివరకూ ప్రజలను సంఘంలో ఏమని పిలిచేవారు? శిష్యులు (అపొ 9:19 చూడండి)

: మొదటిసారిగా అంతియొకయలో శిష్యులు ఏమని పిలువబడ్డారు? ''క్రైస్తవులు''

: అప్పటివరకూ ప్రజలు శిష్యులని పిలువబడ్డారు. క్రీస్తుని వెంబడించువారు శిష్యులని పిలువబడ్డారు. వారిలో క్రీస్తు 12 మందిని ఎన్నుకొని వారికి అపొస్తలులు అని పేరుపెట్టాడు. యెరూషలేములో సంఘము మొదలైనప్పుడు ప్రజలు శిష్యులని పిలువబడ్డారు. ఎప్పుడైతే పౌలు శిష్యుడయినాడో, క్రైస్తవుడనే పదం వచ్చింది. ఆపదం ఆరోజుల్లో చెడ్డదిగా ఉండెను.

: ఎన్నిసార్లు క్రైస్తవుడు అనే పదం బైబిలులో ఉపయోగించబడిందో ఊహించండి? (మూడుసార్లు)

: ఎన్నిసార్లు 'శిష్యుడు' అనే పదం బైబిలులో కనిపిస్తుంది? (270 సార్లు)

పై వాక్యం ప్రకారం ఈవిధంగా చెప్పవచ్చు.

శిష్యుడు = క్రైస్తవుడు = రక్షణ.

మీరు శిష్యులు కాకపోతే క్రైస్తవులు కాలేరు. మీరు రక్షింపబడలేరు. శిష్యులు మాత్రమే నిజమైన క్రైస్తవులు.

**3) మార్కు 1:16 - 20**

: మొదటిగా క్రీస్తు ఆవ్యక్తితో ఏమని చెప్పాడు.? (వచ్చినన్ను వెంబడించమని)?

: ఎందుకు క్రీస్తు భూలోకానికి వచ్చాడు? (పాపులకి రక్షణ కల్గించుటకు, మనపాపాలకొరకు చనిపోవుటకు, కోల్పోయిన వారిని రక్షించుటకు)

: ''మనుష్యులను పట్టుజాలరులు'' అంటే అర్థం ఏమిటి? (మనుష్యులను దేవుని వద్దకు తీసుకుని రావడం)

: కాబట్టి శిష్యుని కర్తవ్యం ఏంటి? (మనుష్యులను పట్టుజాలరిగా ఉండాలి)

: 18వ వ. లో సీమోను, అంద్రెయ వారి వలను వదిలి రావటం చూస్తాము. అంటే వారు వారి జీవనాధారాన్ని వదిలి రావడానికి సిద్ధంగా ఉన్నారు. అందుకే వారు శిష్యులు. వారు శిష్యులను చేయుటం, క్రీస్తుని వెంబడించడం, వారి ఉద్యోగంకన్నా, డబ్బు సంపాదించడంకన్నా, వారి భవిష్యత్తుకన్నా మొదటి స్థానం ఇచ్చారు. వారు మనలా సామాన్యులైనా, క్రీస్తు చూపించిన ప్రాముఖ్యత వారు చూపించారు.

: 19-20 లో యాకోబు, యోహాను వారి తండ్రిని జీతగాండ్రవద్ద వదిలిరావడం చూస్తాము. అప్పుడు వారి తండ్రి ఆసమయంలో ఏమనుకుని ఉండవచ్చు?

: వారి తండ్రి ఆ సమయంలో ఇలా చెప్పి ఉండవచ్చు.

కేవలం కొద్దిరోజుల క్రింద కలిసిన వ్యక్తిని వెంబడించుటకు, జన్మనిచ్చిన తండ్రిని, కుటుంబాన్ని, వ్యాపారాన్ని, అందరిని ఎలావదిలి వెళ్తున్నారని అనవచ్చు. ఎంతడబ్బు మీ చదువుగురించి ఉపయోగించాను. వ్యాపారం నడిపిస్తావని నీమీద ఎన్ని ఆశలు పెట్టుకున్నాను. చేపలు పట్టే నీవృత్తి ఏమైపోతుంది.

: కాని ఇక్కడ యాకోబు మరియు యోహాను ఎవరి మాటవిన్నారు? వారి తండ్రినా (లేదా) క్రీస్తునా? (క్రీస్తునే)

: అందుకే వారు శిష్యులు. వారికి మరియు ఆయన లక్ష్యము, వారి కుటుంబంకంటే, వృత్తికంటే మొదటి ప్రాముఖ్యతగా ఉండెను.

: మీరు శిష్యులు కావాలనుకుంటే మీకుటుంబం ఏమంటుంది?

**4. మత్తయి 28: 18-20**

: ఎవరు ఇప్పటినుండి మనకు అధికారిగా వుంటారు ? (యేసు)

: కాని లోకంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, ప్రభుత్వము, బోధకులు, పాస్టర్లు వీరికి అధికారం ఉంటుంది. కాని క్రీస్తు గొప్ప అధికారి.

: పాస్టర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఏదో చెబుతారు, క్రీస్తు ఒకటి చెబుతున్నాడు. కాని మనం ఎవరి మాటలు వినాలి? (యేసు).

: నిజమైన అధికారం గురించి మనం తెలుసుకున్నట్లయితే కుల, మతములలో ఉన్న సందేహాలు, తికమకలు అన్నీ తీసివేయబడతాయి.

పాస్టర్లు, బోధకులు, యజమాని చివరకి నేనుకూడా తప్పుగా ఉండవచ్చు గాని క్రీస్తు మరియు ఆయన వాక్యాలు ఎప్పుడు తప్పుకాదు.

: పైవాక్యాలలో క్రీస్తు శిష్యులకు ఏంచేయమని చెప్తాడు.

(వెళ్ళి శిష్యులను చేయుమని)

: ఇక్కడ క్రీస్తు కేవలం మనం సంఘమునకు వెళ్ళి ఎవరో వచ్చి సహాయం గురించి అడిగేవరకు వేచి చూడమని అనలేదు. కాని మనం 'వెళ్ళి', శిష్యులను 'చేయుమని' చెబుతున్నాడు.

: క్రీస్తు మనల్ని సంఘంలో ఏంకావాలని చెబుతున్నాడు. (శిష్యులను),

: క్రీస్తుకి సంఘంలో సభ్యులు కావాలా? (లేదా) శిష్యులా (శిష్యులు)

: క్రీస్తు సంఘంలో ప్రతి సభ్యుడు శిష్యుడు కావాలి. ఇది 'నిజమైన' సంఘం. ప్రతిఒక్కరు శిష్యులు కావాలి. ఎందుకంటే అది క్రీస్తుయొక్క ఆజ్ఞ

: ఎవరు బాప్తిస్మము తీసుకోవాలి? (ఎప్పుడైతే మనిషి శిష్యుడిగా ఎలా ఉండాలో తెలుసుకుంటే అతను బాప్తీస్మము తీసుకోడానికి అర్హుడు.

: ఎవరైనా సరే శిష్యుడుఅయ్యి బాప్తీస్మము తీసుకుంటారుకాని బాప్తీస్మము తీసుకుని తరువాత శిష్యులు కారు. క్రీస్తు ఆజ్ఞ ప్రకారం అనుసరించాలిగాని, పాస్టర్ల (లేక) మన సొంత ఆలోచన ప్రకారం నడవకూడదు.

: ఎవరైన ఒక క్రొత్త శిష్యుడు బాప్తీస్మము తీసుకుని ఏమి చేయాలని చెబుతున్నాడు? (ఏదైతే ఆయన ఆజ్ఞ ఇచ్చిన ప్రకారం ప్రతిదానికి లోబడి ఉండాలి అని)

: ఒక మనిషికి నిజం నేర్పించుట సులువా (లేక) దానికి లోబడి ఉండమని చెప్పడం సులువా? (నేర్పించడమే)

ఉదా. కి అబద్ధంచెప్పవద్దు అని చెప్పడం సులువు కాని అలా కాకుండ నేర్పించడం సులువుకాదు.

: చాలా మంది పైన ఉన్న ఆజ్ఞకు లోబడి ఉంటారు. వారు బహిరంగంగా సభలు ఏర్పాటు చేసి వారంవరకు సువార్త బోధిస్తారు. అద్భుతాలు, చాలామందికి బాప్తీస్మములు ఇస్తారు. తరువాత వెళ్ళిపోతారు. కాని క్రీస్తు ఆజ్ఞకి, ఆయన చేసిన దానికి విరుద్ధంగాఉంది. క్రీస్తు శిష్యులకు చేసిన తరువాత వారితో 3 సం. లు ఉన్నాడు. వారికి నేర్పించాడు. సరిదిద్దాడు. ప్రోత్సాహించాడు, ప్రేమించాడు మరియు చివరికి ఆయన చనిపోయి తిరిగిలేచి వచ్చి వారితో 40 రోజులు ఉండి చాలా విషయాలు నేర్పించాడు. మనం క్రీస్తు అడుగు జాడలలో నడవాలి గాని.

మధ్యవారులు, సులువైనవారులగుండా వెళ్ళగూడదు.

: ఒక తల్లి నవమాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చి ఇక నాపని అయిపోయింది. ఇక నువ్వు నీగురించి నువ్వే చూసుకో అని చెబుతుందా? అలా చెప్పలేదు. అమ్మయొక్క బాధ్యత ఆ బిడ్డపుట్టిన తరువాత మొదలవుతుంది. మత్తయి 28:18-20 నువ్వు క్రీస్తుఇచ్చిన ఆజ్ఞప్రకారం నడవనట్లయితే శిష్యునివి ఎలా అవుతావు.

: కేవలం మనం పత్రాలు, కార్డులు పంచిపెట్టాలని క్రీస్తు ఉద్దేశ్యంకాదు. మనం వెళ్ళి నిజంగా ఆయన ఆజ్ఞలకు విధేయత చూపించేలా నేర్పించాలి.

ఉదా: శిష్యరికం యొక్క పథం.

: ఉదాహరణకు మీరు, నేను, నోట్సురాసే శిష్యుడు, మనం ముగ్గురు ఈసంవత్సరంలో ఒక్కొక్క శిష్యుడిని చేద్దాం. సంవత్సరము చివరికి ఎంతమంది అవుతారు. '6' ఆరుగురు, 2వ. సంవత్సరం (12) 3వ సం. (24)

: ఇదే విధంగా చేస్తే ప్రపంచాన్ని మొత్తాన్ని శిష్యులుగా చేయుటకు ఎన్ని సంవత్సరాలు పడుతుంది. (32 సంవత్సరాలు)

: శిష్యులను చేసే సంఘములు ఎన్ని తెలుసు మీకు ?

: శిష్యులను చేసే సంఘములు ఎన్ని తెలుగు మీకు?

: మా సంఘము----లో ---- మందితో మొదలైంది.

మేము ఇప్పుడు మొత్తం ---శిష్యులము ఉన్నాము.

ప్రతి ఆదివారం ---మందికి పైగా సంఘమునకు వస్తారు. మేము అందరం శిష్యులను చేస్తాము.

: మీ సంఘపు సభ్యులు శిష్యులను చేస్తారా?

: మీరు ఎప్పుడు అయినా శిష్యులను చేస్తారా? (ఒకవేళ వారు 'అవును' అంటే, మిమ్మల్ని ఎవరు శిష్యరికం చేస్తున్నారని? అడగండి మీరు ఎవర్ని శిష్యరికం చేస్తున్నారు? ఎంతమంది శిష్యులను ఇప్పటివరకు మీరు చేసారు? వారి పేర్లు ఏంటి)

: శిష్యుని యొక్క మొదటి లక్ష్యం, లక్షణం ఇదే, ఇతరులను శిష్యులను చేయడం.

**యోహాను 8:31-32**

: ఇక్కడ క్రీస్తు ఎవరితో మాట్లాడుతున్నాడు? (ఆయన్ని నమ్మిన యూదులతో)

: క్రీస్తుపైన నమ్మిక ఉంటే నిజమైన శిష్యులా మీరు? (లేదు) ఆయన వాక్యాలను (బైబిల్) అనుసరించి, పాటించాలి.

: చాలామంది మతస్తులు మనముందు ఉన్నారు. వారికున్న భక్తివల్ల వారు స్వర్గాన్ని చేరుతారా? మీరు క్రీస్తు బోధనలను పాటించాలి.

: ఇక్కడ క్రీస్తు, మీరు నా వాక్యమందు నిలిచి ఉంటే మీరు నా నిజమైన శిష్యులైఉందురు. అప్పుడే మీకు సత్యము తెలుస్తుంది. ఆ సత్యం మిమ్మల్ని స్వతంత్రులినిగా చేయును. దేనినుంచి మీపాపాలనుంచి, వేరే మాటల్లో చెప్పాలంటే నిజమైన శిష్యులు పాపం నుంచి స్వతంత్రులవుతారు.

**యోహాను 12:42 -43.**

: ఈ అధికారులు క్రీస్తుని నమ్మారా? (అవును)

: కాని మీరనుకుంటున్నారా వారు శిష్యులని? (లేదు)

: ఎందుకు వారు శిష్యులు కాదు? (వారు ప్రజలకు భయపడ్డారు)

: వారు పాతసంఘంనుంచి వెలివేయబడతారని భయపడ్డారు. వారు దేవుడు ఏమనుకుంటాడు అని ఆలోచించడంకంటే ప్రజలేమనుకుంటారని భయపడ్డారు. మన లక్ష్యం దేవుడిని సంతోషపెట్టడం. ప్రజల్ని కాదు.

: మీరు శిష్యులయితే మీకుటుంబం ఏమంటుంది?

**(7) యోహాను 13:34-35**

: ఎందుకు ఇది ఒక క్రొత్త ఆజ్ఞ (ఎందుకంటే క్రీస్తు మనల్ని, తను తన శిష్యులను ఎంతగా ప్రేమించాడో మనం కూడా అంతగా ప్రేమించాలని కోరుకుంటున్నాడు. ఇది క్రొత్తది మరియు ప్రత్యేకమైనది)

: మనకందరికి సమాన లక్ష్యం ఉంది కనుక మనం ఒకరికొకరి పట్ల అటువంటి ప్రేమ కలిగి ఉండాలి.

: ఏవిధంగా క్రీస్తు తన శిష్యులను ప్రేమించాడు. (వారికి సేవచేసాడు, వారిని గద్దించాడు, నేర్పించాడు, ఆయన ... వారితో పంచుకున్నాడు, వారిమాట విన్నాడు, వివాహవేడుకలకు వారితో వెళ్ళాడు, ఆయన జీవితకాలమంతా వారితో ఉండి సమయము గడిపాడు).

: క్రీస్తు మనల్ని ప్రేమించినట్లు మనం కూడా ప్రేమించినట్లయితే ఇతరులతో సమయం గడుపుతున్నామా? (శిష్య... మనం ఎలా చేస్తున్నామో)

: ఇలా మనం ప్రేమించుకుంటే ఒకరికొకరు నేర్పించుకుంటామా?

: నిజంగా మనం ఒకరిపట్ల ఒకరు ప్రేమ కల్గిఉంటే, ఒకరిమాట ఒకరు వింటామా?

: మనం ఈలాంటి ప్రేమ కల్గిఉంటే ఒకరిజీవితాలు ఒకరు చూసుకుని షరతులు చేసుకుంటామా (అవును, శిష్య... మనం చేసుకునేలా)

: మీరు వెళ్ళే సంఘమునకు, ఈ సంఘమునకు ఏమైనా వ్యత్యాసం ఉందా?

: క్రీస్తు ప్రకారం, మనకెలా తెలుస్తుంది, మనుష్యులు నిజమైన శిష్యులని (వారికి ఒకరికొకరి పట్ల ఉన్న ప్రేమవల్ల...

: ఇదే శిష్యుని యొక్క నాణ్యమైన లక్షణం, ఒక శిష్యుడు ఇతరులను నిజంగా ప్రేమిస్తాడు.

: మీరు, మా సంఘంలో ఉన్న శిష్యులతో లోతైన అనుబంధం కలిగి ఉండాలనుకుంటున్నారా? సంఘంలో జరిగే కూటమికి రాగలరా? మీ ప్రణాళిక ఏంటి?

## (8) లూకా 11:1-4. ✓

శిష్యుడు అంటే అది చేసి, ఇది చేయకుండా ఉండటం కాదు. కాని దేవునితో మంచి సంబంధం కలిగి ఉండటం. ... యొక్క శిష్యులు ఆయన వద్ద దేవునికి ఎలా ప్రార్థన చేయాలో నేర్చుకున్నారు. మనం కూడా ప్రార్థన నేర్చుకుని ... మంచి సంబంధం కల్గి ఉండాలి.

## (9) లూకా 9:23-26

: ఒకవేళ మనం క్రీస్తును వెంబడించాలంటే మనం ఏం చేయాలి? (మనల్ని మనం ఉపేక్షించుకోవాలి)

: ప్రయోగాత్మకంగా మిమ్మల్ని మీరు ఉపేక్షించుకోవడం అంటే ఏంటి? (మీ నిద్రను ప్రార్థన కొరకు ... పొగత్రాగటం, ఆహ్వానించుటకు మిమ్మల్ని మీరు ఉపేక్షించుకోవాలి)

: మీ సిలువను మీరు మోసుకోవడం అంటే ఏంటి? (ఒక క్రైస్తవుడిగా ప్రతిరోజ కష్టములను ఎదుర్కొనడం)

: మీరు క్రైస్తవుడయితే ఏంటి మీరు ఎదుర్కొనే సమస్యఏంటి?

: మీరు క్రైస్తవులు కావడం మీ కుటుంబం తిరస్కరిస్తే ఏం చేస్తారు? వారి మాట వింటారా? (లేదా) దేవుని వాక్య... నడుస్తారా? (దేవునివాక్యం).

: ఒకవేళమనం క్రీస్తు గురించి, ఆయన వాక్యాలగురించి సిగ్గు పడితే తీర్పు దినము న ఏం జరుగుతుంది?

: క్రీస్తు చెప్పినమాటల ప్రకారం మనం ప్రపంచాన్ని జయించిన మనకేమి ప్రయోజనం, చివరికి నరకానికి వెళ్తాము...

: పరలోకరాజ్యం చేరడం కంటే ముఖ్యమైన దేమైనా ఉందా?

## (10) లూకా 14:25-33.

: క్రీస్తు ప్రకారం మనం శిష్యులు కావాలంటే మనం ఏంచేయాలి? (మన కుటుంబాన్ని) చివరికి మన సొంత జీవి... గురించి మరచిపోవాలి.

: నిజానికి మన కుటుంబాన్ని ద్వేషించాలా? లేదు, కాని మనకు దేవుని పట్ల ఉన్న ప్రేమ, ఇతరుల ప్రేమ కంటే ఎక్కు...

ఉండాలి. క్రీస్తు మన జీవితంలో ప్రథమస్థానం వహించాలి.

: ఏంటి మీ జీవితంలో క్రీస్తు కంటే ముఖ్యమైంది? పంచుకోండి.

: మీ కుటుంబంమీరు శిష్యులు కాకుండా ఆపేస్తే మీరు ఏంచేస్తారు?

: 28-30 వచనముల ప్రకారం మన గృహం కట్టుకునేముందు మనం ఏంచేయాలి?

: అదేవిధంగా మీరు శిష్యునిగా ఉండాలంటే దాని గురించి మీరు నిర్ణయం తీసుకునేముందు ఆలోచించాలి. ఉద్రేకమైన, బలహీనమైన నిర్ణయం తీసుకోవద్దు. ఆ నిర్ణయం జీవితకాలం నిలబడాలి.

31-32 వచనముల ప్రకారం అక్కడ ఇద్దరు రాజులున్నారు. ఎవరు యుద్ధంలో గెలుస్తారు? (20,000 మందితో ఉన్నరాజ)

: ఒకవేళ 10,000 మందితో ఉన్నరాజ తెలివైనవాడైతే అతను ఏంచేస్తాడు. (రాజీపడటానికి ఒప్పుకుంటాడు)

: ఎవరు రాజీని కుదురుస్తారు? (20,000 రాజ)

: 10,000 మందితో ఉన్నరాజ చెప్పగలడా, నేను రాజీపడతానుకాని, 10,000 మందికి చికెన్ బిర్యాని ఇప్పించమని? లేదు.

: శాంతికి కావలిసిన కారకాలు ఏంటి? (లొంగిపోవడం)

: 20,000 మంది రాజ ఎవరు? (దేవుడు)

: 10,000 మంది రాజ ఎవరు? (మనం, మనకి మంచి లక్షణాలు ఉండవచ్చు, మంచి అలవాట్లు ఉండవచ్చు, మంచిదైవభక్తిగలస్నేహితులు ఉండవచ్చుకాని చివరకు మనం దేవునికి లోబడి ఉండనట్లయితే మనం కోల్పోతాము).

: మనం చెప్పవచ్చా నాయిష్టం వచ్చినట్లు క్రైస్తవుడిని అవుతానని (లేదు)

: దేవుని ప్రకారం శాంతి అంటే ఏంటి? (అన్ని వదులు కోవడం)

: అంటే బట్టలు లేకుండా పరుగెత్తడమా? (లేదుగాని, ఆయన, మనకు చెబుతున్నాడు, మనం ఆయన్ని వెంబడించాలంటే విప్లవాత్మకమైన నిర్ణయం చేసుకోవాలి మరియు మనజీవితం మొత్తం శిష్యులను చేయాలి)

: మీరెప్పుడైనా అలాంటినిర్ణయం చేసుకున్నారా?

ముగింపు: ఇప్పటివరకూ మీరు చదివిన వాక్యాలు ప్రకారం మీరు నిజమైన శిష్యులుగా జీవిస్తున్నారా? (ఒకవేళ క్రీస్తు ఇక్కడ కూర్చున్నట్లయితే మీరు ఏమి చబుతారు).

: మీరు శిష్యులు కానట్లయితే క్రైస్తవులా ?

: మీరు శిష్యులు కావాలనుకుంటున్నారా?

: నిజమైన శిష్యులు ఎంతమంది మీకు తెలుసు ఎవరైతే వాక్యాల ప్రకారం నడుస్తూ ఉన్నారో? మీపాత సంఘంలో ఉన్న స్నేహితుల గురించి ఏంటి? మీ తల్లి దండ్రులగురించి ఏంటి?

షరతు: మీరు నిజమైన క్రైస్తవుడు కావాలనుకుంటే ప్రతిరోజ బైబిల్ చదవాలి, ప్రార్థన చేయాలి. మాతో కలుస్తూ ఉండాలి. ప్రతి కూటమికీ కావాలి, మీరు కూడా ఆహ్వానించాలి, దేనిలోనైతే మారాలను కుంటున్నారో ఆపాపాలను వదిలెయ్యాలి. మూడు వారాలు శిష్యునిగా జీవించడం ప్రయత్నించు అప్పుడు నువ్వు పూర్తిగా, గట్టి నిర్ణయం చేసుకోవచ్చు. మీ తల్లిదండ్రులతో, మీ స్నేహితులతో, మీ క్రొత్త ఒప్పుదల గురించి మాట్లాడండి.

# దేవుని యొక్క వాక్యము

## 1. రెండవ తిమోతి 3:16-17

*Maths & Restaurant Illustration*

ప్ర: ఈపైన ఇచ్చిన వాక్యము ప్రకారము బైబిలులో ఎంత భాగం దేవునినుంచి వచ్చింది?

ప్ర: మనం వాటిని ఎన్నుకొని తీసికొని నమ్మకమునుంచి ఆచరించగలమా?

హోటల్ ఉదాహరణ: మీకు ఇష్టమైన హోటల్ ఏది? మీరు అక్కడికి వెళ్ళినపుడు మీకు ఏది తీసుకోవాలి అని తెలుసు "హా ఒక ఇడ్లి సాంబారు వద్దు ఎక్కువ చట్నీకావాలి" కొంతమంది ఇదే పద్ధతిలో బైబిలు విషయంలో కూడా చేస్తుంటారు. "హా ప్రేమించడం సరే - నేను కొంచెం అలానే ఉంటాను. కాని ఆ హానించడం - వద్దు నమస్కారం. సంతోషం గా ఉండటం - అవును ప్రార్థన చెయ్యడం కొంతవరకు చెయ్యగలను. కాని మనం అలాచెయ్యకూడదు. మనకి ఇష్టమైనది బైబిలునుంచి ఎన్నుకొని దానినే వెంబడిస్తాను అని చెప్పలేము. అది ఎందుకూ పనికి రాకుండా పోతుంది.

ప్ర: బైబిలు అనేది ఆచరణలో ఉన్న ఉపయోగ కరమైన పుస్తకమేనా?

ప్ర: ఏవిధంగా ఉపయోగకరమైనది? బోధించడం అంటే ఏమిటి? హెచ్చరించడం అంటే ఏమిటి? సరిదిద్దటం అంటే ఏమిట

ప్ర: 17వ వచనం ప్రకారం మనం బైబిలు కలిగి ఉన్నట్లైతే దైవత్వమైన జీవితం జీవించడానికి వేరే దారి అవసరమా? (లేదు) మనకి కావలసిన వన్నీ బైబిలులోనే ఉన్నాయి..

ప్ర: దేవుడు సత్యవిషయంలో అయోమయ పరిస్థితిలో ఉన్నాడని మీరు అనుకుంటున్నారా? (లేదు)

ప్ర: మానవుడు సత్యం గురించి నిర్ణయించుకోవడంలో అయోమయ పరిస్థితిలో ఉన్నాడా? (అవును)

ప్ర: అదిఎవరి తప్పు? (మానవునితప్పు)

లెక్కల ఉదాహరణ: ఒకటీచరు ఉన్నారనుకోండి. టీచర్ అడిగారు 2+2 అంటే ఎంత అని ఒక విద్యార్థి లేచి 6 అని మ్యాగజైన్‌లో ఉంది అని చెప్పాడు. వేరే విద్యార్థి లేచి 5 అని మా అమ్మ చెప్పింది అని చెప్పాడు. ఇంక కొంత మంది 3 అని చెప్పాడు. కాని చివరగా ఒక విద్యార్థి లేచి 4 అని లెక్కల పుస్తకంలో ఉంది అని చెబుతాడు. పైన చెప్పిన వాళ్ళ లో ఎంతమంది కరక్టుగా చెప్పారు ?

అదే విధంగా సత్యం అనేది ఒక్కటే ఉంది. కాని ప్రజలు ఏమి చదివితే దాన్ని వెంబడిస్తారు. వాళ్ళు కుటుంబములో ఏమిచేస్తే అది వాళ్ళ స్నేహితులు ఏమి చెప్తే ఆదారిలో వెళతారు. వారినిపైవిషయాలు సత్యమైన దారిలోకి నడిపించవు. ఇక్కడ ఒక్కటే సత్యముంది. మన డ్యూటి ఆ సత్యమును వెదకి పట్టుకోవటం.

సి: ముందువరమైన ప్రపంచంలో ఎందుకు అనేకమైన తెగలు విడిపోయినాయో కొన్ని కారణాలు చూద్దాం.

## 2. II వ తిమోతి 4:3-4

ప్ర: ఈవాక్య ప్రకారం ప్రజలు ఏమి చేస్తూ ఉంటారు? (తప్పుబోధచేసేవాళ్ళనివెంబడిస్తూ ఉంటారు. ఎవరైతే వాళ్ళని చెడువారిలోకి నడిపించడాన్ని ఇష్టపడతారో)

ప్ర: వాళ్ళు ఎందుకు అలా చేస్తున్నారు? ([illegible] బట్టి)

ప్ర: ఏవిధమైన సందేశాన్ని ప్రజలు ఎక్కువగా ఇష్టపడతారు? (మీరు మంచివారే ఉన్నారు. సంతోషంగా తీసుకో. పొగ తాగితే తప్పేమీ లేదు. ఎవరూ మంచివాళ్ళు లేరు. ప్రతి ఒక్కరు తప్పు చేసే వారే దేవుడు అర్థం చేసుకుంటాడులే.--- మొదలైనవి)

ప్ర: మనం ఏది వెంబడించాలి? అవసరమైనదా లేక వినడానికి ఇష్టపడేదా?

ప్ర: మీరు సిటీలో ఎన్నో దేవాలయాలు చూసిఉండవచ్చు. మీకు ఏది వినాలని ఇష్టపడతారో అది ఎవరు చెబుతారు.

## 3. హెబ్రీయులకు 4: 12-13

ప్ర: బైబిలు అనేది చనిపోయిన పుస్తకమా? (కాదు ఇది జీవిస్తూ జీవింపచేసే పుస్తకం)

ప్ర: బైబిలును ఇక్కడ కత్తితో ఎందుకు పోల్చారు? (పదునుగా ఉండి ఖండిస్తుంది కాబట్టి)

ప్ర: ఒకవేళ ఎవరైనా మిమ్మల్ని కత్తిలో భయపెడ్తే ఏమిచేస్తారు?

పరిగెత్తారా? లేక రక్షించుకోవడాన్ని ప్రయత్నిస్తారా?)

సి: ఇదే కరక్టుగా ప్రజలు చేసేది ఎప్పుడైతే వాళ్ళు బైబిలును ఎదుర్కొనవలసి వస్తుందో - వాళ్ళు పారిపోవడాన్ని ప్రయత్నిస్తారు. లేక పోతే ఎదురు తిరిగి గర్వంగా మారిపోతారు.

*Doctor*

డాక్టర్ ఉదాహరణ: ఒకవేళ ఎవరైనా మిమ్మల్ని కత్తితో భయపెడితే ఏమి చేస్తారు? (పరుగెత్తడమో లేక రక్షించుకోవడమో) అలాగే ప్రజలు ఎవరైనా బైబిలు విషయంలో చెప్తే అవిధంగానే ప్రవర్తిస్తారు. ఒకవేళ డాక్టరు దగ్గరికి వెళ్ళినప్పుడు అతడు చెప్తాడు. మీకాలులో ట్యూమర్ ఉంది. ఆపరేషన్ చెయ్యకపోతే కాలు తీసి వెయ్యాలి అని చెప్తే మీరు ఆపరేషన్‌కి సిద్ధపడ్తారా? (అవును) అదే విధంగా బైబిలు విషయంలో కూడా భయ పడొద్దు.

సి: బైబిలుకూడా డాక్టరు వలెనే వంటిదే. ఇది చాలా ముఖ్యమైనది. అది కూడా మన జీవితంలోని పాపాన్ని తీసి వేస్తుంది. కాని పైన చెప్పినట్లు ఎప్పుడైతే బైబిలులో వాక్యములు కష్టం అనిపిస్తాయో మనకి లోలోపల అనిపిస్తుంది దూరంగా వెళ్ళిపోవాలని తప్పించుకొని తిరగాలని అనిపిస్తుంది. లేకపోతే వాదించడం మొదలు పెడతాం.

ప్ర: మీరు ఎప్పుడైనా అలా ప్రేరేపించబడ్డారా. ఇంకొక సారి అసలు రాకూడదు అని?

ప్ర: బైబిలు లోని వాక్యములు మీకు కష్టం కలిగించినా కూడ మీరు బైబిలును వెంబడించడానికి ఇష్టపడతారా?

ప్ర: యోహాను 12: 48 ప్రకారం తీర్పు రోజున మీరు దేనిపై తీర్పు తీర్చబడతారు? (దేవుని వాక్యము ద్వారా)

సి: 13వ వచనం ప్రకారం దేవునికి మన ఆలోచనలు అన్ని తెలుసు.

టి.వి. ఉదాహరణ: ఒక టి.వి. మీ భుజం మీద ఉందనుకోండి. అది మీ ప్రతి ఆలోచనలను ప్రతి ఒక్కరికి ఎవరైతే మీ ప్రక్క నుంచి వెళ్తున్నారో వారికి చూపిస్తుంది. అది మీరు మార్చగలరా మీరనుకున్నట్లు?

## 4. మొదటి తిమోతి 4:16

సి: మనజీవిత సిద్ధాంతాన్ని మనం ఎప్పుడూ చూసుకుంటూ ఉండాలి మన జీవితం ఒక మంచి ఉదాహరణగా ఉండి ఎదుటి వాళ్ళు దాన్ని అనుకరించే విధంగా ఉండాలి. మరియు మనం మంచి దారిని వాళ్ళకి బైబిలు ద్వారా బోధించాలి.

## 5) అపోస్తలుల కార్యములు 17:11

ప్ర: ఇక్కడ బెరియనులు ఏవిధంగా వర్ణించబడ్డారు? (ఉత్తమమైన గుణవంతులు)

**ప్ర: ఒకవేళ దేవుడు మిమ్మల్ని ఉత్తములు అని పిలిస్తే మీరు ఏవిధంగా స్పందిస్తారు?**

ప్ర: వాళ్ళు ఎందుకు గుణవంతులు? (వారు ఆసక్తి కలవారు, రోజు బైబిలు చదువుతారు)

ప్ర: ఆసక్తిగా ఉండడం అంటే ఏమిటి? (టైమ్‌కి కలుసుకోవటం, లేటుగా ఉండకూడదు. మొదటి స్థానంలో ఉండటం, ఏవిధమైన సాకులు చెప్పకపోవడం, నిజంగా బైబిలు చదవడాన్ని ఆసక్తి చూపించడం)

ప్ర: మీరు ఆసక్తిగా ఉన్నారా? మీరు ఆసక్తిగలవారుగా ఉండాలనుకుంటున్నారా?

సి: ఒకవేళ మీరు క్రైస్తవులుగా ఉండాలి అనుకుంటే మీరు నిజంగా ఆసక్తిగలవారై ఉండాలి. మేము మీకు బలవంత పెట్టడం కాదు. మీరు మీ ఆసక్తిని మీ పనుల ద్వారా చూపించాలి. టైమ్‌కి రావడం, మీటింగ్‌కి, బైబిలు చదవడాన్ని, మీ అంతట మీరే చదవడాన్ని, ఒకనిజమైన స్నేహితులు గా మాతో ఉండడాన్ని, అలాగే మేము కూడా ఎంతో ఆసక్తిగా

ఉన్నాం.మీ స్నేహంకోసం. మేము మీకు సహాయం చెయ్యడానికి ఎంతో ఆసక్తిగా ఉన్నాం.

ప్ర: రోజు మీరు ఎంత సేపు బైబిలు చదువుతారు?

ప్ర: ఎలా చదువుతారు? జాగ్రత్తగా పరిశీలిస్తూ చదువుతారా)

సి: మీరు బైబిలు చాలా శ్రద్ధగా చదవాలి అని ఆశిస్తున్నాం. ఏదో మేము చెప్తున్నాం కదా అని ఒప్పుకోవడం కాదు. దానికొరకే ప్రతిస్టడీలో మీకొరకు నోట్సు వ్రాసి ఇస్తున్నాము.

## 6. మత్తయి 15:3

ప్ర: ఏసు ఈ ప్రజలని ఏమని పిలుస్తున్నారు ? (వేషధారులు)

ప్ర: వారు ఎందుకు మతాచారులుగా ఉన్నారు? వాళ్ళు సంఘానికి వెళ్తారా ? వాళ్ళు ప్రార్థన చేస్తారా? (అవును)

ప్ర: ఎందుకు వాళ్ళు వేషధారులు? ( 7 - 9 వచనాలు) (వాళ్ళు చెప్పేది ఒకటి చేసేది మరొకటి - సంఘానికి వెళ్ళడం ఒక్కటే సరిపోతుందా దేవుణ్ని సంతోషపరచడానికి?)

ప్ర: వారు ఏవిధమైన బోధలు వెంబడిస్తున్నారు? (ఆచారపరమైనవి)

ప్ర: ఆచారాలు ఎప్పుడు తప్పుడు వేనా? (కాదుకాని ఎప్పుడైతే బైబిలును తప్పుపట్టిస్తారో అప్పుడు)

ప్ర: కొన్ని ఉదాహరణలు ఇవ్వండి ఇప్పుడు ప్రపంచంలో జరిగే విషయాలు బైబిలుకి వ్యతిరేకమైనవా? (కేవలం ఆదివారం మాత్రమే భక్తిగా ఉండటం, ప్రార్థన గుర్తు చేసుకోవడం కాలీగా ఉన్నాం కాబట్టి, ఆచారులు దేవునికి ప్రజలకు మధ్య రాయబారం చెప్పడం మొదలైనవి.

ప్ర: మీరు ఆచారాలను వదిలివేయడానికి సిద్ధంగా ఉన్నారా? ఏదైతే దేవుని వాక్యానికి వ్యతిరేకమైనదో.

గమనిక: ఒక్కొక్క స్టడీ ఒక్కొక్క ఆచారాన్ని గురించి ఉన్నది. మీరు దానిలో కలిసి ఉన్నారా? వారు ఏవిధమైన ఆచారాలు పాత పద్ధతులు లోంచి వచ్చిందో. మనం వాళ్ళ అవసరాన్ని తెలుసుకొని బైబిలులో వాక్యం ద్వారా వాళ్ళ పద్ధతులు ఏవైతే బైబిలుకు వ్యతిరేకంగా ఉన్నవో వాటిని వదిలిపెట్టి బైబిలువాక్యానికి లోబడి నడిచేటట్టు నేర్పించాలి. వాళ్ళు కేథలిక్స్ లేక పెంతేకోస్తు లేక ప్రొటెస్టంట్స్ లేక హిందువులో తెలుసుకొని వారి పద్ధతుల్ని సరిదిద్దాలి.

చివరిగా:

ప్ర:ఈస్టడీ ద్వారా మీరు ప్రపంచంలో ఎందువల్ల ఇన్ని మతాలు పద్ధతులు ఏర్పడ్డాయో అర్థంచేసుకోగలిగారా? అలాగే ఎలా మీరు వాటినుంచి బయటపడగలరు?

సి: ఎప్పుడూ వాక్యాన్ని శ్రద్ధగా పరిశీలించాలి. ఎలాగైతే బెరియను అపొస్తలు 19: 11 లో చేసారో. తప్పు బోధలు, మతాచారాలు వంటి పద్ధతుల్ని వాక్యం హెచ్చరిస్తుంది. మొదటి తిమోతి 4:16 లో (మీ జీవితాన్ని మీ పద్ధతుల్ని జాగ్రత్తగా, శ్రద్ధగా క్షుణ్ణంగా పరిశీలించండి)

సవాలు: (షరతు):

రోజు బైబిలు 30 నిముషాలు చదవండి. (లేక 3 అధ్యాయాలు) మత్తయి సువార్తనుంచి మొదలుపెట్టండి. మనం కలిసినప్పుడల్లా మేము అడుగుతూ ఉంటాం మీరు చేస్తున్నారా లేదో తెలుసుకోవడంకోసం.

# చర్చి (సంఘము)

ఈ దినము మనము చర్చి (సంఘము) గూర్చి నేర్చుకుందాము. బైబిలు (పరిశుద్ధ గ్రంథము) ప్రకారము మనకు ఏమి నేర్పుతుంది.

## (1) అపొస్తలులు 17:24

ప్రశ్న: చర్చి గూర్చి (సంఘము) మీ అభిప్రాయము ఏమిటి?

సి: చాలామంది చర్చి అనగా ఒక పెద్ద భవనము దానిపై ఒక సిలువ ఉంటుంది. వారు దానిని ఒక స్థలము అని నమ్ముచున్నారు. అయితే ప్రకారముగా చర్చి ఒక భవనము కాదు, ఎందుకనగా బైబిలు ప్రకారము దేవుడు ఆలయములోగాని, లేక మనుష్యుడు నిర్మించిన భవనములో నివసించడు.

: సులువైన పదాలతో చెప్పాలంటే, చర్చి అనగా శిష్యుల కూడిక. అందుచేత, స్థలములు, భవనములు ముఖ్యము కాదు. దేవుడు అన్ని చోట్ల ఉన్నాడు. గనుక మనము సంఘముగా ఏ స్థలములో అయినను కూడుకొనవచ్చును, ఒక ఇల్లుకాని, హోలు, పార్కు, ఆటస్థలము, సినిమాహోలు, వగైరా. (యేసుక్రీస్తు మత్తయి సువార్తలో ఇలాచెప్పుచున్నాడు. మత్తయి : 18-20 "ఏలయనగా" ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను.")

## 2. ఎఫెస్సీ 5:23

ప్రశ్న: ఇక్కడ సంఘము గూర్చి ఏవిధంగా వివరించబడినది (ఒక శరీరము) Multi body Illustrat

: సంఘము క్రీస్తు యొక్క శరీరమై యున్నది. కనుక నీవు ఒక వేళ సంఘమును విడిచి పెట్టిన యెడల, నీవు క్రీస్తు శరీరమును విడిచి పెట్టుచున్నావు. కనుక నీవు క్రీస్తును విడిచి పెట్టుచున్నావా?

ప్రశ్న: శరీరానికి శిరస్సు ఎవరు (క్రీస్తు)

ప్రశ్న: ఎవరైన సంఘానికి శిరసై ఉంటారా (లేదు)

: మనము క్రీస్తే సంఘమునకు శిరస్సు అని విశ్వసించాలి. కాని మనుష్యుడు కాదు.

ప్రశ్న: పోప్ సంఘమునకు శిరస్సా? (లేదు)

ప్రశ్న: ఒక శరీరానికి ఎన్ని శిరస్సులు ఉంటాయి. (ఒకటి)

ఉదా: అనుకోండి, అకస్మాత్తుగా ఒక మనుష్యుడు మనగదిలోనికి వచ్చినాడు, అతనికి ఐదు తలలు ఉన్నాయి. అది సాధ్యమా? లేక ఒకమనుష్యునికి ఒక శిరస్సు, పది శరీరాలు వుంటాయా ?

: గనుక నిజమైనది ఒక సంఘము మాత్రమే. అన్ని శాఖలు (డినామినేషన్స్) ఉండడమునరికాదు.

## 3. ఎఫెస్సీ 2:19-20

ప్రశ్న: మనము క్రైస్తవులుగా మార్చబడకముందు, మనము దేవుని దృష్టిలో ఏవిధంగా యున్నాము? (క్రొత్తవారుగా, విదేశీయులమై యున్నాము)

: నీవు ఎప్పుడైతే క్రైస్తవుడిగా అవుతావో అప్పుడు, నీవు దేవుని ప్రజలలో ఒక పౌరుడిగా ఉంటావు. అనగా, నీవు దేవుని రాజ్యములో సభ్యునిగా ఉంటావు.

: సంఘము దేవుని యొక్క కుటుంబము

: ఒక వేళ నీవు సంఘము యొక్క కూటములకు హాజరు కాకపోతే, నీవు దేవుని రాజ్యము యొక్క కూటములు, మరియు దేవుని యొక్క కుటుంబమును కోల్పోతావు.

: నీవు సంఘాన్ని వదిలి పెట్టితే, నీవు దేవుని రాజ్యాన్ని మరియు దేవుని యొక్క కుటుంబాన్ని వదిలి పెట్టు చున్నావు.

ప్రశ్న: మీకు ఎంత మంది సహోదరీలు, సహోదరులు కలరు? (మీ గూర్చి చెప్పండి)

ప్రశ్న: వారికి ఎంత వయస్సు కలదు?

ఉదా: కుటుంబము భోజనం సమయము: అనుకొండి, కొన్ని సంవత్సరాల క్రింద, మీ చిన్న తమ్ముడి వయస్సు 10 సంవత్సరాలు ఉన్నపుడు, అతను రాత్రి 9 గంటలకు కూడ ఇంటికి చేరుకోలేదు. అప్పుడు రమీయొక్క కుటుంబము ఏవిధంగా భావిస్తారు? (చాలా బాధపడుతారు) లేకపోతే, పర్వాలేదు మనం అందరం ఇవి ఆనందిముదాము అని చెబుతారా? (లేదు) వారు అతని కొరకు వెతుకుతారు.

సి: అదే విధంగా, ఎవరైతే సంఘము యొక్క కూటాలకు హాజరు కాక పోతే, వారిగూర్చి బాధ పడతాము. ఎందుకనగా, మనము అందరము ఒక కుటుంబము.

ప్రశ్న: వచనము 20- నిజమైన సంఘము దేనిపై నిర్మింపబడినది. (బైబిలు)

ప్రశ్న: ఒకవేళ, సంఘము బైబిలును అనుసరించి నడవకపోతే, అది నిజమైన సంఘమా? (లేదు)

## 4.మొదటి కొరిం 12:14-20

human body

సి: సంఘము మానవుని శరీరముతో పోల్చినారు. మనకు ఒక శరీరము కలదు. కాని చాల అవయవములు శరీరములో కలవు. అలాగే, సంఘము ఒకటే, మనమందరము క్రీస్తుయొక్క శరీరములోని అవయవములు.

సి: మనుష్యుని శరీరములో ప్రతియొక్క అవయవము ముఖ్యమైనది. అలాగే, సంఘములో ప్రతియొక్క సభ్యుడు కూడ ముఖ్యమైనవాడు. సంఘములో ఎలాంటి గర్వము, పోటి లాంటివి ఉండకూడదు. ఎలాంటి తారతమ్యము, కులము, రంగు, మీ కుటుంబ గత చరిత్ర, విద్య లాంటివి భేదాలు ఉండకూడదు. దేవుని దృష్టిలో ప్రతి ఒక్కరు చాల ముఖ్యమైన వారు.

సి: సంఘములో ప్రతి ఒక్కరి లక్ష్యము ఏమిటి?
(శిష్యులను చేయుడము - మత్తయి 28: 18-20)

## (5) హెబ్రీయులకు 3:12-13

సహోదరులారా, జీవముగల దేవుని విడిచి పోవునట్టి విశ్వాసము లేని దుష్టహృదయము మీలోకి ఎవనియందైనను ఒకవేళ ఉండునేమో అనిజాగ్రత్తగా చూచుకొనుడి.

సి: సంఘములో మనము ఒకరినొకరి ఆత్మీయతపై భాద్యత తీసుకొనాలి. మన జీవితమేకాదు, ఇతరుల జీవితంకూడా చూడాలి. మనంజీవముగల దేవుని నుండి తప్పి పోకుండ చూడాలి. మనము అన్ని కూటములకు రాకపోతే, ఇవి అన్ని ఎలా చేయుగలము?

సి: గనుక మనము సంఘము యొక్క అన్ని కూటములను రావలెను.

ప్రశ్న: మొదటసారి మీరు పాపము చేసినపుడు ఎలా భావించారు. (అబద్ధము, కామము, జారత్వం, దొంగిలించడం) (తప్పుచేసినట్లు, చెడ్డగా) మీగురుంచి చెప్పండి.

ప్రశ్న మీరు చాలాసార్లు పాపము చేసిన తర్వాత ఎలా భావించారు? (ఎటువంటి సిగ్గు లేదు)

సి: పాపము మన హృదయాన్ని కఠినపరచి దేవుని నుండి దూరపరచును. ఇది మీజీవితం లో ఎప్పుడైన జరిగిందా ?(మీగూర్చి చెప్పండి)

ప్రశ్న: మనము ఏవిధంగా మనహృదయమును కఠినపర్చకుండ జాగ్రత్త పడవచ్చు ? (ఒకరినొకరు ప్రతి దినము ఉత్సాహపర్చుకొనడము)

ప్రశ్న: ఎవరు ఈపనులు చేయాలి ( ప్రతి ఒక సహోదరుడు, సహోదరి)

ప్రశ్న: మీరు తరచుగా క్రైస్తవుడుని ఎప్పుడు మూస్తారు? (ప్రతిదినము)

ఉదా: బొగ్గు: అనుకొండి కొన్ని బొగ్గులు నిప్పులో ఎర్రగా మండుచున్నాయి. నీవు గనక ఒక ఎర్రటి మండుచున్న బొగ్గును ఒక పరికరము సహాయముతో తీసి దానిని నేలపై పెట్టితే ఏమవుతుంది ? అది కొద్ది సమయము మండి, ఆ తరువాత బూడిదగా మారి మండడం మానివేస్తుంది. మళ్ళీ ఆ బొగ్గును మరల అగ్నిలో వేస్తే ఏమౌతుంది? అది మరల ఎర్రగా మండును.

సి: మనము స్వంతంగా క్రైస్తవులుగా జీవించలేము. మనకు సంఘము కావాలి. సంఘములేని పక్షములో ఆత్మీయతంగా చనిపోవుదుము. అందుచేత మనము సంఘముయొక్క కూటములకు రావలెను.

ప్రశ్న: మనము సంఘము యొక్క అన్నికూటములకు రావడం ఎంత ముఖ్యము?

ప్రశ్న: మండుచున్న బొగ్గులలో ఒక ఎర్రటి మండిన బొగ్గును తీసి, చల్లారిన బూడిద బొగ్గులలో పెట్టినచో, చల్లారిన బొగ్గులు మంటను రగుల్చునా? (లేదు) - ఎందుకనగా, ఎర్రటి మండిన బొగ్గ చల్లారిన బొగ్గులనుమండించు ప్రయత్నంలో ఆ బొగ్గకూడా చల్లారి పోవును.

సి: అలాగే నిజమైన క్రైస్తవుడు, జీవములేని సంఘములో ఉండరాదు. మనము నిజమైన క్రైస్తవులు ఏసంఘములో ఉంటారో ఆ సంఘమునకు పోవలె. నీవు జీవము లేని సంఘముతో మార్పునొందవు. నీవు నిరుత్సాహపడి పోతావు. ఇంక నీవుకూడ జీవము లేని వాడిగ సంఘములో ఉంటావు. మనము ఎప్పుడు సజీవముగల, నిజమైన, సంఘములో సభ్యుడిగా ఉండాలి.

## 6) హెబ్రీ 10:24:25

ప్రశ్న: మనము సంఘమునకు వచ్చిన తర్వాత దేనిని గూర్చి ఆలోచించాలి?
(ఒకరి వల్ల ఒకరు ప్రేమ కలిగి ఉండడానికి హెచ్చరింపు మంచి క్రియలు చేయుడంగురించి)

ప్రశ్న: ఎవరైన మనల్ని, ముల్లుతో పొడిచిన యెడల ఏవధంగా ఉంటుంది? (ముల్లు చాలా పదునుగా ఉటుంది. సాధారణంగా గుఱ్ఱము వేగంగా వెళ్ళాలంటే ముల్లుతో పొడుస్తారు) మనము సంఘానికి వెళ్ళి ఒకరికి ఒకరము సహాయము చేసుకొనడానికి ముందుకు రావలి. కాని ప్రేక్షకుని మాదిరి కూర్చోవద్దు. సంఘానికి వెళ్ళడము వలన మరియు కూటములకు వెళ్ళడము వలన మన ప్రవర్తన మారుతుంది.

ప్రశ్న: పైన చెప్పిన ప్రకారము కొంతమందికి ఎలాంటి అలవాట్లు ఉంటాయి? (కూటములకు రాక పోవడము)

ప్రశ్న: అది సరియైనదా? (లేదు - చాల చెడ్డ అలవాటు)

సి: జీవితం ఎన్నోరకాల అలవాట్లతో కూడినది. కొంతమంది సరియైన సమయానికి నిద్రలేస్తారు, కొంతమంది ఎప్పుడు ఆలస్యంగా లేస్తారు. కొంతమంది అబద్ధము చెప్పే అలవాటు ఉటుంది. కొంతమంది నిజాన్ని చెప్పుతారు. ముఖ్యమైన విషయము ఏమనగా, కూటములకు రాకపోవడము లాంటి అలవాటు చేసుకొనకూడదు.

సి: నీవు క్రైస్తవునిగా ఉండాలంటే మంచి అలవాట్లు చేసుకోవాలి. నీవు సంఘము యొక్క ప్రతి కూటములకు రావాలి. (ఆదివారము, మంగళవారము మరియు బైబిలు చర్చ) నీవు ప్రతి దినముబైబిలు చదివి ప్రార్థించాలి. ప్రతి దినము అభివృద్ధి కావాలి, ఆహ్వానించాలి.

ప్రశ్న: పైన చెప్పిన విషయముపై మీయొక్క అభిప్రాయము ఏమిటి ?

## 7) అపొస్తులుల కార్యములు 2: 42

ప్రశ్న: ఎడతెగకుండ ఉండటం అంటే ఏమిటి?
(చాల తీవ్రతగా, శ్రద్ధ వహించడము)

ప్రశ్న: మీరు ఇదివరకు దేనిపై ఎడతెగకుండ ఉన్నారు? ఏమిటి?

ప్రశ్న: పై వచనము ప్రకారము వారు దేనిపై ఎడతెగకుండ యున్నారు? (బైబిలు పఠనము, క్రైస్తవ కూటములకు, ప్రార్థ

జల్లపై, ప్రార్థన)
ప్రశ్న: నీవు గనుక పూర్తిగా సమర్పించుకుంటే మీరు ఏమైన కూటములకు రాకుండ ఉంటారా? (లేదు)
మన సంఘము గూర్చి వివరించండి.
ప్రశ్న: మీయొక్కపాత సంఘము సంగతి ఏమిటి?
అది బైబిలులో చెప్పినట్లు ఉన్నదా?
ముగింపు
ప్రశ్న: మీరు అర్థము చేసుకున్నారా. ఎందుకు మనము అన్ని కూటములకు రావలి?
ప్రశ్న: మీరు మీ పాత సంఘాన్ని వదలి, నిజమైన సంఘానికి రావడానికి ఇష్టపడతారా? (సంఘము అనగా నిజమైన శిష్యులతో కూడి ఉండుట)
షరతు:
ఇప్పటినుండి, సంఘము యొక్క ప్రతి కూటమునకు రావలి. మంచిలోతైన క్రైస్తవ సంబంధము కలిగి యుండాలి. మీ పాత సంఘమును విడిచి, నిజమైన సంఘములో సభ్యుడిగా ఉండాలి.

## పాపము - 1

### 1) రోమా: 3:23

